మహనీయుడు జ్యోతిరావు పూలే

● ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

అద్దంకి: సంఘసంస్కర్త, సామాజికవేత్త, కులనిర్మూలన వ్యవస్థతో పాటు, మహిళోద్ధరణకు కృషి చేసిన జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పూలే వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహోన్నత ఆశయాలతో సమాజం హితం కోసం పనిచేసిన మహనీయుడు పూలే అని అన్నారు. అనంతరం పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, నాయకులు పాల్గొన్నారు.

పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఏపీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా బంగ్లారోడ్‌లోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి , ఐక్యవేదిక అధ్యక్షుడు జ్యోతి రమేశ్‌బాబు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పూలే అడుగుజాడల్లో నడవాలి..

చీరాల: మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం చీరాలలో నిర్వహించారు. పట్టణంలోని గడియార స్తంబం సెంటర్‌లో ఎమ్మెల్సీ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా విద్యకు పెద్దపీట వేసి మహిళా పాఠశాలను స్థాపించిన ఆయన ఎప్పటికి చిరస్మరణీయుడని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, అవ్వారు ఆదినారాయణమూర్తి, శ్రీను. దామిశెట్టి శ్రీనివాసరావు, రమేష్, అవ్వారు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పూలే వర్ధంతి సందర్భంగా గడియార స్తంభం సెంటర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, మున్సిపల్ కౌన్సిలర్లు గోలి జగదీష్, మల్లెల లలిత, తోకల అనిల్, గుంటూరు ప్రభాకరరావు, చీమకుర్తి బాలకృష్ణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ హ్యాండ్లూమ్ డైరెక్టర్ అవ్వారు ముసలయ్య, నియోజకవర్గ నాయకులు షేక్ సుభాని, కొడూరి ప్రసాద్‌రెడ్డి, శిఖా సురేష్, ఎస్.అనిల్, సుబ్బారావు, శ్రీను పాల్గొన్నారు.


జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కృష్ణచైతన్య


పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ సునీత


పర్చూరులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పర్చూరు (చినగంజాం): పర్చూరు వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవల గురించి నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కఠారి అప్పారావు, నాయకులు కోట శ్రీనివాసరావు, ముప్పాళ్ల రాఘవయ్య, శృంగవరపు రాఘవేంద్రరావు, ఆకుల హేమంత్, కుంచనపల్లి రమేష్, గాదె సురేష్, జంగా అనిల్, ఒగ్గిశెట్టి ప్రసాద్, లంకా శివ, శివయ్య, చెంచుబాబు, రామకృష్ణ, పూర్ణయ్య, చిన్ని, కొల్లా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు

● శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: కేవలం అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల లబ్ధి అందించామని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో సాగుతున్న నాలుగో రోజు మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే కమిటీ సిఫార్సులు కావాల్సి వచ్చేవని.. తమ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు ఏమీ లేవన్నారు. అర్హత ఉన్న వారికి ఇంటికి వచ్చి పథకాల లబ్ధిని అందజేశారని వివరించారు. కావున మళ్లీ జగనన్నను సీఎం చేసుకుందామని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, సర్పంచ్ విజయవీణ, పార్టీ మండల అధ్యక్షుడు రావి శ్రీధర్, మండల, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంక్షేమ పథకాలతో సంతోషంలో ప్రజలు

● ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

అద్దంకి రూరల్: జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధించిందని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం అద్దంకిలోని కట్టకింద పాలెం సచివాలయ పరధిలోనిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేశ్. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, కౌన్సిలర్‌లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు. సంతమాగులూరు మండలంలోని కుందుర్తి గ్రామ సచివాలయ పరిధిలో మండల పార్టీ అధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అద్దంకి మండలంలోని మోదేపల్లి గ్రామంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సుంకర శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ భూపతి అయ్యమ్మ, మండలజేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకటరావు, సచివాలయం కన్వీనర్ పేరం అశ్వని, నాయకులు వాసిపల్లి రవీంద్రారెడ్డి, మారెడ్డి కృష్ణారెడ్డి, పున్నారావు నాయకులు పాల్గొన్నారు.

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చితల పేరయ్య అన్నారు. మంగళవారం కొత్తూరు సచివాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డులను పేరయ్య ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు టీ. నరేష్, సర్పంచ్ హెచ్ అశ్వనీ, ఎంపీటీసీ యం అంజలిబాయి, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఈవోఆర్డీ సుమతి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


పార్టీ జెండా ఎగుర వేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం సచివాలయం పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు సీఎం కావాలంటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కొత్తపాలెం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ప్రసన్నలక్ష్మి, ఎంపీటీసీలు ఎం రాంబాబు, కళ్యాణి నాగాంజనేయ రెడ్డి, యల్లావుల తిరుపతిరావు, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గేరా రవీంద్రనథ్, బాపిరెడ్డి, సర్పంచ్‌లు వీ సాంబశివరావు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే స్వరూపరాణి, ఈఓపీఆర్డీ ఎస్ వేణు, వైస్ ఎంపీపీ కే బాబురావు, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, కొండూరి గోవింద్, ఎన్ సుబ్బారెడ్డి, పాదర్తి ప్రకాష్, కేవీ సుబ్బారావు చౌదరి, టీ తిరుపతిరావు, అంకయ్య, పీ లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు,

మార్టూరు/ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని చిమ్మిరిబండ గ్రామంలో మంగళవారం సాయంత్రం నాయకులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ జంపని నాగవర్ధిని ఆధ్వర్యంలో మండల స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జంపని వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, గడ్డం మస్తాన్‌వలి, మైలా చిననాగేశ్వరరావు, అంజయ్య, కరిముల్లా, నాగురు షరీఫ్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ షేక్‌మస్తాన్ వలి, ఈఓపీఆర్డీ అన్నం శ్రీనివాసరావు, చిగురుపాటి మురళి, రాయని తిరుపతి రాయుడు, చిగురుపాటి మోహనరావు, సుధీర్ , చెన్నుపాటి అనిల్, గుంటూరు శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.


చినగంజాం: ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


కొత్తపాలెం సభలో మాట్లాడుతున్న ఎంపీపీ అంకమ్మరెడ్డి


చీరాలలో మాట్లాడుతున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

పర్చూరు మండలంలోని గొల్లపూడి సచివాలయం పరిధిలో ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మండల కన్వీనర్ కఠారి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ ముప్పాళ్ల రాఘవయ్య పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అర్హులందరికి అందాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని బెస్తపాలెం సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బీ జైసన్‌బాబు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత, తోకల అనిల్, మించాల సాంబశివరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలానే పట్టణంలోని రామ్‌నగర్‌లోని సచివాలయం పరిధిలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, పట్టణ అధ్యక్షులు-1 కోంద్రు బాబ్జి, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కోలా శివ, మొగిలి దీపిక, మల్లి రామకృష్ణ, మల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు. చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు ఎన్.రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, బుర్ల మురళి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరించిన ఆమంచి

పర్చూరు (చినగంజాం): మండలంలోని బోడవాడ గ్రామంలో డిసెంబర్ 6వ తేదీ జరగనున్న డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ నూతన విగ్రహావిష్కరణ కరపత్రాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత నాయకులు కూరాకుల ఇస్సాక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆమంచి

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

మార్టూరు: ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ విద్యార్థినికి ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మంగళవారం మార్టూరులో రూ.40 వేలు ఆర్థిక సాయమందించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమం మంగళవారం మార్టూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లిపాక దివ్య అనే విద్యార్థిని చదువుకై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సంఘ ప్రతినిధులు నగదును దివ్యకు అందజేశారు.

నేడు చినగంజాంలో జగనన్నకు చెబుదాం

చినగంజాం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం మండలంలో బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కే స్వరూపరాణి తెలిపారు. పూలవారి పాలెం గ్రామంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమానికి మండల పరిధిలోని అధికారులు, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, అందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

ఆక్రమణల తొలగింపులకు నోటీసులు

బల్లికురవ: అక్రమ కట్టడాలను తొలగించేందుకు మంగళవారం అధికారులు నోటీసులు అందజేశారు. బల్లికురవలో ఆర్అండ్‌బీ రోడ్ మార్జిన్‌లోని ఆక్రమణదారులకు షోకాష్ నోటీసులను పంచాయతీ సెక్రటరీ షేక్ బాజీ, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మహేష్ అందజేశారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మార్టూరు: మండలంలోని జొన్నతాళి గ్రామంలో మంగళవారం రాత్రి పది గంటల ప్రాంతంలో మార్టూరు పోలీసులు దాడి నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామంలో పోలేరమ్మ గుడి ఎదురు వీధిలోని ఓ తోటలో గత కొన్ని నెలలుగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నారనే ముందస్తు సమాచారంతో సీఐ పి అక్కేశ్వరావు తమ బృందంతో దాడి చేశారు. పేకాటాడుతున్న 10 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక కారు, ఐదు బైకులు, రూ.35 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.